## జలశక్తి అభియాన్ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ కార్యదర్శి వీడియో సమావేశం

అమరావతి,25 మార్చి:దేశవ్యాప్తంగా జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సూచించారు.జలశక్తి అభియాన్ కార్యక్రమంపై శుక్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా రాజీవ గౌబ మాట్లాడుతూ 2019 లో ప్రధాన మంత్రి నరేంద్ర మోది జలశక్తి అభియాన్ మొదటిదశ కార్యక్రమాన్ని ప్రారంభిచగా తొలుత దేశంలో నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్న256 జిల్లాల్లో గల 2836 బ్లాకుల్లోను,మరో 1592 బ్లాక్‌లలో రెండవ దశలోను అమలుచేశారన్నారు.మొదటి దశను 2019 జూలై 1నుంచి సెప్టెంబర్ 30 వరకు రెండో దశను 2019 అక్టోబర్ 1 నుంచి 2019 నవంబర్ 30 వరకు అమలు చేశారని ఆయన తెలిపారు.భూగర్భ జల నిపుణులు రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులతో కలిసి నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్న జిల్లాల్లో నీటి సంరక్షణ,నీటివనరుల నిర్వహణకు కృషి చేయాలని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ చెప్పారు.నీటి ని పొదుపు చేయడం,వాన నీటి సంరక్షణ,సంప్రదాయేతర జల వనరులు,చెరువుల పునరుద్ధణ,బోరు బావులను రీచార్జి చేయడం,వాటర్‌షెడ్ అభివృద్ధి చేయడం వంటి చర్యలు పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు.కమ్యునిటీ భాగస్వామ్యంతో ఈకార్యక్రమాన్ని పెద్దఎత్తున అమలుచేయడం ద్వారా నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సిఎస్ లు ఇతర అధికారులను ఆదేశించారు.

అదే విధంగా వివిధ తాగునీట సోర్సుల్లో గల ఆక్రమణలను తొలగించడం,కేచ్ మెంట్ ఏరియా పనులను,సాయిల్ మాయిశ్చర్ పరిరక్షణ పనులు చేపట్టడం,చెక్ డ్యాంలు, పెర్కులేషన్ ట్యాంకులు నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సూచించారు.అలాగే నర్సరీల అభివృద్ధి,కొండలు గుట్టలపై పచ్చదనాన్నిపెంపొందించడం,అవెన్యూ ప్లాంటేషన్ చర్యలు చేపట్టడం,ఇనిస్ట్యూషనల్ ప్లాంటేషన్ వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.అంతేగాక వివిధ నీటి వనరులను,చిన్న నీటి చెరువులు

పునరుద్ధరించడం,వరదకట్టల పరిరక్షణ,ఫీడర్ చానల్,సప్లయ్ చాన్ల నిర్వహణ వంటి పనులు చేపట్టాలని రాజీవ్ గౌబ అన్నారు.

జలశక్తి అభియాన్ మలిదశ కార్యక్రమాన్ని ఈనెల 29వతేదీన భారత రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్ ప్రారంభించనున్నారని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ చెప్పారు.ఈకార్యక్రమం అమలుకు రాష్ట్ర స్థాయిలో నోడలు అధికారిని నియమించడంతో పాటు జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ నోడలు అధికారిగా జిల్లా అధారిటీలను నియమించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అందరు సర్పంచ్ లను ఈకార్యక్రమంలో పూర్తిగా భాగస్వాములను చేయాలని చెప్పారు.జిల్లాల వారీగా అన్ని జలవనరుల వివరాలను జియో ట్యాగింగ్ చేయడం,జల వనరులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సరి చూసుకోవడం దాని ఆధారంగా శాస్త్రీయ విధానంలో నీటి పొదుపునకు చర్యలు తీసుకోవాలని కేబినెట్ కార్యదర్శి రాజీవ గౌబ సిఎస్ లకు చెప్పారు.

అనంతరం రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ ప్రతిశాఖ ఒక నోడలు అధికారిని వెంటనే నియమించాలని చెప్పారు.అలాగే జలశక్తి అభియాన్ కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల వారీగా వార్షిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని అన్నారు.ఈకార్యక్రమం అమలుకు సంబంధించి ఎప్పటికప్పుడు పొటోలు,వీడియో క్లిప్లింగ్ లను అప్ లోడ్ చేయాలని ఆయా శాఖల అధికారులకు చెప్పారు.

ఈవీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక కార్యదర్శి డా.చలపతి రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)